యూనిట్ 2

# 4. అడవి తల్లి

## చిత్రం చూడండి - ఆలోచించండి - మాట్లాడండి



★ చిత్రం చూడండి. చిత్రంలో ఏవేవి ఉన్నాయో చెప్పండి.

★ మీరు ఏయే జంతువుల్ని చూశారు? అడవిలో ఏయే జంతువులు నివసిస్తాయి?

★ ఒక్కొక్కసారి అడవి జంతువులు గ్రామాల్లోకి / ఊళ్ళల్లోకి వస్తున్నాయి కదా? ఇలా ఎందుకు వస్తున్నాయి?

★ అడవిలో జంతువులు ఉండడంవల్ల కలిగే మేలు ఏమిటో ఆలోచించి చెప్పండి.

**పిల్లలకు సూచనలు :**

★ పాఠంలోని చిత్రాలను చూడండి. చిత్రాలను గురించి మాట్లాడండి.

★ పాఠాన్ని చదవండి. అర్థంకాని పదాలకింద గీత గీయండి.

★ గీత గీసిన పదాలకు అర్థాలను మీ మిత్రులను గాని, ఉపాధ్యాయులను గాని అడిగి లేదా పదాలు - అర్థాలు అన్న పట్టికలో చూసి తెలుసుకోండి.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ



అడవితల్లి బావురంటోంది
ఆదుకొమ్మని వేడుకుంటోంది
తోడుగుందామా అడవికి ఊపిరౌదామా
తోడుగుందామా అడవికి ఊతమౌదామా

పూలవాసన గాలికిచ్చి
పండ్లుకాయలు మనిషికిచ్చి
వాగువంకల ఏటి నడకతో
కొండకోనల గొంతు తడిపి
మనిషి మనుగడలోన మలుపై
నిలిచినట్టి అడవితల్లికి
తోడుగుందామా అడవికి ఊపిరౌదామా
తోడుగుందామా అడవికి ఊతమౌదామా

॥అడవి॥

గంతులేసే లేళ్ళ గుంపుకు
మనసుదోచే అందమిచ్చి
ఆకసాన ఎగిరే పక్షికి
రంగురంగుల రెక్కలిచ్చి
జగతికి అందం తెచ్చిన అడవి
అంతకంతకు తరుగుతు ఉంటే
తోడుగుందామా అడవికి ఊపిరౌదామా
తోడుగుందామా అడవికి ఊతమౌదామా

॥అడవి॥

నీటిచుక్కకు సాయమిచ్చి
నల్లమబ్బును నింగికిచ్చి
గాలితరగల పైకి పంపి
వానజల్లును నేలకు దింపి
పచ్చదనమే పంచిన అడవి
చినుకు రాలక చిన్నబోతే
తోడుగుందామా అడవికి ఊపిరౌదామా
తోడుగుందామా అడవికి ఊతమౌదామా

॥అడవి॥

అడవిలేక అవని లేదు
చెట్టులేక చెలిమి లేదు
మొక్క మానై ఎదగకుంటే
జీవకోటికి బతుకు లేదు
చెట్టు చేమను రక్షించుకుంటూ
బతుకుదీపం కాపాడుకుంటూ
తోడుగుందామా అడవికి ఊపిరౌదామా
తోడుగుందామా అడవికి ఊతమౌదామా

॥అడవి॥

- తాడికొండ వెంకట నరసింహారావు



SCERT
republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారిచే ఉచిత పంపిణీ



## ఇవి చేయండి



### I వినండి - ఆలోచించి చెప్పండి



(అ) గేయాన్ని రాగయుక్తంగా పాడండి. అభినయం చేయండి.

(ఆ) అడవి మనకు ఏమేమి ఇస్తుంది? అయితే అడవికి మనం ఏమి చేస్తున్నాం?

(ఇ) అడవికి మనం ఎందుకు తోడుగా ఉండాలి?

### II చదవండి - అర్థం చేసుకొని చెప్పండి - రాయండి



(అ) కింది పదాలను చదవండి. గేయంలో ఇలా చివర వచ్చే పదాలను గుర్తించి గీత గీయండి.

| | |
|---|---|
| బావురంటోంది | గాలికిచ్చి |
| వేడుకుంటోంది | మనిషికిచ్చి |

(ఆ) గేయంలో మబ్బు ఎలా ఏర్పడుతుందో వాన ఎలా కురుస్తుందో తెలిపే పంక్తులను చదవండి. భావాన్ని సొంత మాటల్లో రాయండి.

..........................................................................................................

..........................................................................................................

(ఇ) గేయం చదవండి. 'అడవి' ఎవరెవరికి ఏమేమి ఇచ్చిందో చెప్పండి.

ఉదా : 1. గాలికి - పూలవాసన

2. మనిషికి - ..........................................................

3. లేళ్ళకు - ..........................................................

4. పక్షికి - ..........................................................

5. నింగికి - ..........................................................

(ఈ) కింది గేయాన్ని చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.

అడవిలేక అవని లేదు
చెట్టులేక చెలిమి లేదు
మొక్క మానై ఎదగకుంటె
జీవకోటికి బతుకు లేదు
చెట్టుచేమను రక్షించుకుంటూ
బతుకు దీపం కాపాడుకుంటూ

© SCERT not to be republished

1. అవని అంటే అర్థం ఏమిటి?
2. జీవకోటి బతకాలంటే ఏమేమి కావాలి?
3. అన్ని మొక్కలూ మానులౌతాయా? మానులయ్యే మొక్కలను రెండింటిని గురించి రాయండి.
4. చెట్లను రక్షించడంవల్ల ప్రయోజనాలు ఏవి?

**(ఉ) ముందు పాఠాల ఆధారంగా ్క, ్గ, ్చ, ్జ ఒత్తు గల పదాలను గుర్తించి రాయండి.**

| ్క | ్గ | ్చ | ్జ |
|---|---|---|---|
| | | | |

© SCERT not to be republished

## III రాయండి



**(అ) 'అడవితల్లి బావురంటోంది. ఆదుకొమ్మని వేడుకుంటోంది' అని కవి ఎందుకన్నాడు? దీని ద్వారా మీరు ఏమి గ్రహించారు?**


**(ఆ) 'జగతికి అందం అడవి' అనే వాక్యంపై మీ అభిప్రాయం తెలపండి?**

**(ఆ) అడవికి అందాన్ని ఇచ్చేవి ఏవేవో రాయండి?**

**(ఇ) గేయంలో "అడవికి తోడుగా ఉందాము" అని ఎందుకన్నారు?**

**(ఈ) గేయం సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.**

## IV పదజాలం



**(అ) కింది పదాలకు సరైన అర్థాన్నిచ్చే పదానికి '◯' చుట్టండి.**

ఉదా : **అవని** : ప్రపంచం, సముద్రం, (భూమి)

**చెలిమి** : ప్రేమ, స్నేహం, ద్వేషం

**జగతి** : నది, ప్రపంచం, ఆకాశం

**వృక్షం** : చెట్టు, పంటలు, పూలు

**అరణ్యం** : లోయ, జలపాతం, అడవి


## V సృజనాత్మకత



**(అ) అడవి బొమ్మ గీయండి. రంగులు వేయండి. దాని ఆత్మకథను రాయండి.**

నా గురించి తెలుసుకున్నారు కదా? నేనే అడవిని. నన్ను అరణ్యం అని కూడా అంటారు. నావల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి ................................

## VI ప్రశంస / ప్రాజెక్టు పనులు



**అ) రవి గేయం చదివి, చెట్లను కాపాడాలనుకున్నాడు. గ్రామంలో ప్రజలందరికీ చెట్లను పెంచడంవల్ల కలిగే లాభాలను గురించి చెప్పాలనుకున్నాడు. తన మిత్రులందర్నీ పిలిచాడు. ఊరేగింపు నిర్వహించాలనుకున్నాడు. అందుకోసం ఇలా నినాదాలు తయారుచేశాడు.**

1. పచ్చని చెట్లను పెంచుదాం - ప్రాణవాయువును పంచుదాం
2. పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు
3. వృక్షాలను మనం రక్షిస్తే - అవి మనల్ని రక్షిస్తాయి.

ఇలాంటి నినాదాలు మీరు మరికొన్ని తయారుచేయండి లేదా సేకరించండి. వాటిని పాఠశాలలో ప్రదర్శించండి.

© SCERT not to be republished

## VII భాషను గురించి తెలుసుకుందాం



**(అ) కింది పదాలు చదవండి. పట్టిక ఆధారంగా పదాలను జతపరచి వీలైనన్ని వాక్యాలు రాయండి.**

| | | |
|---|---|---|
| మంజు | పాట | చూసింది |
| అంజి | ఆట | చూశాడు |
| రహీం | సినిమా | వెళ్ళింది |
| రోస్ | కథ | పాడింది |
| | | ఆడాడు |
| | | రాశాడు |
| | | ఆడాడు |

ఉదా : మంజు పాట పాడింది.

..........................................

..........................................

..........................................

..........................................

..........................................

..........................................





### నేనివి చేయగలనా ?

| | |
|---|---|
| 1. గేయాన్ని రాగయుక్తంగా పాడగలను. | ఔను / కాదు |
| 2. గేయాన్ని ధారాళంగా చదవగలను. | ఔను / కాదు |
| 3. గేయం సారాంశాన్ని సొంతమాటల్లో రాయగలను. | ఔను / కాదు |
| 4. అడవిబొమ్మ గీసి దాని ఆత్మకథను రాయగలను. | ఔను / కాదు |